క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ రాహుల్‌హెగ్డే

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన సీపీఎస్ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సరం టేబుల్ క్యాలెండర్‌ను బుధవారం ఎస్పీ రాహుల్‌హెగ్డే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీపీఎస్ రద్దు కావాలని ఆకాంక్షించారు. తాను సీపీఎస్ ఉద్యోగినేనని, పోలీస్ శాఖలో సీపీఎస్ పరిధిలో చాలా మంది ఉద్యోగులు ఉన్నారన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్‌కుమార్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి పునఃప్రతిష్ఠకు భూమి పూజ



భూమి పూజ చేస్తున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి

ఆత్మకూరు (ఎస్) : మండల పరిధిలోని బొప్పారం గ్రామంలో బొడ్రాయి పునః ప్రతిష్ఠకు భూమి పూజ కార్యక్రమాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల వేణారెడ్డి, భాస్కర్, బొడ్రాయి కమిటీ చైర్మన్ నల్లు ఉపేందర్ రెడ్డి, వైస్‌చైర్మన్ గోపగాని పెద్దవెంకన్న, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలపై విచారణ జరపాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి సహకార సంఘంలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు దోసకాయల ఫణినాయుడు కోరారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. చిల్లేపల్లి సహకార సంఘంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు 2020–21 సంవత్సరంలో జరిగిన అక్రమ అవకతవకలపై విచారణ చేపట్టాలని కోరారు. ఆయన వెంట జల్లి గణేష్, పెనుగొండ రవివర్మ, రాపర్తి హరిప్రసాద్, దంతాల భరత్ నాయుడు, నల్లగంతుల వెంకటేశ్వర్లు ఉన్నారు.


27న నూతన కమిటీ ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న బాబుమాదిగ

భానుపురి (సూర్యాపేట) : టీఎస్ఎమ్మార్పీఎస్ జిల్లా నూతన కమిటీని ఈనెల 27న ఎన్నుకోనున్నట్లు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ తెలిపారు. బుధవారం సూర్యాపేటలో సంఘం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పల్లేటి లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ఆరోపించారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సబ్‌ప్లాన్ నిధులను ఆ వర్గానికి అందేటట్లు చూడాలని కోరారు. మేడి పాపన్న నాయకత్వంలో వర్గీకరణ లక్ష్యంగా పోరాటం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనుక జానయ్య, పట్టణ అధ్యక్షుడు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు మహేందర్, ప్రధాన కార్యదర్శి రాజేష్, నాయకులు మురళి, భరత్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



బాలకృష్ణను సన్మానిస్తున్న నాయకులు

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన అలకుంట్ల బాలకృష్ణ ఇటీవల ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాతి వీరమల్లు, పానుగంటి నరసింహారెడ్డి, కసిరెడ్డి రాంరెడ్డి, వెంకన్న, లక్ష్మీకాంత్, శేఖర్‌రెడ్డి, సత్తయ్య, రవి, శ్రీను, బాలరాజు, లింగయ్య, రమేష్ పాల్గొన్నారు.

‘పది’ విద్యార్థుల ఇక్కట్లు తీరేనా?

- మండలంలో పరీక్ష కేంద్రం లేక ఇబ్బందులు
- పరీక్ష రాసేందుకు సుమారు 8నుంచి 10కి.మీ వెళ్లాల్సిన దుస్థితి
- ఏడేళ్లుగా తప్పని ఎదురుచూపులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు



నాగారంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల



పదో తరగతి పరీక్ష రాసేందుకు వెళ్తున్న విద్యార్థులు (ఫైల్)

నాగారం : నూతనంగా ఏర్పడిన నాగారం మండలంలో పదోతరగతి విద్యార్థులకు పరీక్ష కేంద్రం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏడేళ్లుగా పరీక్ష కేంద్రాల కోసం ఎదురుచూసినా విద్యాశాఖ అధికారులు పరీక్ష కేంద్రాలను కేటాయించకపోవడంతో నిరాశ తప్పడం లేదు. ఈ ఏడాదైన పది పరీక్ష కేంద్రాలను కేటాయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. మండలంలో 6జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక మోడల్‌స్కూల్, ఒక ప్రైవేట్ స్కూల్ ఉన్నాయి. ఈ విద్యార్థులు పది పరీక్ష రాసేందుకు సుమారు 8నుంచి 10కి.మీ ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. విద్యార్థులు పరీక్షలు రాసేందుకు రవాణా భారంతో పాటు సమయానికి వెళ్లడానికి ఇబ్బంది పడుతూ పరీక్ష సక్రమంగా రాలేని పరిస్థితి నెలకొంటున్నాయి.

మూడు మండలాల్లో పరీక్షలు..

నాగారం మండలం నుంచి పదోతరగతి విద్యార్థులు పరీక్ష రాసే మూడు మండలాలకు వెళ్లాల్సి వస్తుంది. ఉమ్మడి మండలాల ప్రకారం పది పరీక్ష కేంద్రాలను నిర్వహిస్తుండటంతో మండలంలోని పసునూర్, పస్తాల, శాంతినగర్, లక్ష్మాపురం గ్రామాల విద్యార్థులు తుంగతుర్తిలో, నాగారం, నాగారంబంగ్లా, వర్ధమానుకోట, మాచిరెడ్డిపల్లి, డి.కొత్తపల్లి, పేరబోయినగూడెం, నర్సింహులగూడెం గ్రామాల విద్యార్థులు జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలో, ఫణిగిరి, ఈటూరు, మామిడిపల్లి గ్రామాల విద్యార్థులు తిరుమలగిరి మండల కేంద్రంలో పది పరీక్షలు రాస్తున్నారు. దీంతో విద్యార్థులు సుమారు 8నుంచి 10కి.మీపైగా దూరం ప్రయాణించి పరీక్షలు రాయనున్నారు. మండలంలోని పలు గ్రామాలకు సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. నాగారం మండల కేంద్రంలో 10పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఏటా కోరుతున్నప్పటికీ మంజూరు కాకపోవడంతో విద్యార్థులు అవస్థలు తప్పడం లేదు. ఏటా విద్యార్థులు బస్సులు లేదా ఇతర ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి పరీక్షలకు వెళ్తున్నారు. దీంతో సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోలేకపోవడంతో పాటు ప్రయాణంలో అలసిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మండల విద్యార్థులు ఇబ్బందులు పడకుండా మండల కేంద్రంలో పదోతరగతి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి



“ నూతనంగా ఏర్పడిన నాగారం మండల కేంద్రంలో పదోతరగతి పరీక్ష కేంద్రాలు లేక విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లి పరీక్ష రాసేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాగారంలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ గత ఏడాది డీఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశాం. పదోతరగతి విద్యార్థులు మండలంలో పరీక్ష కేంద్రం లేకపోవడంతో ఏటా తుంగతుర్తి, అర్వపల్లి, తిరుమలగిరి మండలాలకు వెళ్లి పరీక్షలు రాయాల్సివస్తుంది. నాగారం మండల కేంద్రంలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

– గుంటకండ్ల ముకుందారెడ్డి, నాగారంబంగ్లా

ఏఎస్ రావు పరీక్షలో జయ విద్యార్థుల ప్రతిభ



ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

సూర్యాపేటటౌన్ : డాక్టర్ ఏఎస్ రావు అవార్డు కౌన్సిల్ 33వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ ఫైనల్ లెవల్‌లో పట్టణంలోని జయ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల నుంచి పదోతరగతికి చెందిన షేక్ నేహా ఆల్ ఇండియా మొదటి ర్యాంకుతో పాటు 13మంది విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు పేర్కొన్నారు. పదోతరగతి నుంచి గుడిపాటి పవన్ 10వ ర్యాంకు, పోతుగంటి అనిరుధ్ 12వ ర్యాంకు, గోపగాని శ్రీనిఖ 17వ ర్యాంకు, రేపాల జితేంద్రసాయి ప్రసాద్ 23వ ర్యాంకు, లలిత్‌సాయి 28వ ర్యాంకు, అభినవ్‌రెడ్డి 28వ ర్యాంకు, అక్షర మైత్రేయి 31వ ర్యాంకు, 9వ తరగతి నుంచి వల్లభనేని హాసిని 9వ ర్యాంకు, చిత్తలూరి అక్షయ్ 14వ ర్యాంకు, రంగా సుహాన్ 14వ ర్యాంకు, విక్రాంత్ 27వ ర్యాంకు సాధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ అభినందించారు.

భూ సమస్య పరిష్కారానికి హామీ



కోదండరెడ్డికి సమస్యలను వివరిస్తున్న రైతులు

నూతనకల్ : నూతనకల్–మద్దిరాల మండలాల పరిధిలో జెన్నారెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి దగ్గర కొనుగోలు చేసిన రైతుల భూ సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్ చైర్మన్ కోదండరెడ్డి హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఎన్నో సంవత్సరాల క్రితం భూమిని కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్నప్పటికీ కొనుగోలు చేసిన రైతులకు పట్టాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని చైర్మన్‌కు తెల్పడంతో.. పట్టాలు మంజూరు చేయడానికి కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు మూరగుండ్ల లక్ష్మయ్య, పాల్వాయి సూరయ్య, మల్లయ్య తదితరులు ఉన్నారు.

రైతులపై దాడిని ప్రతిఒక్కరూ ఖండించాలి



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : ఢిల్లీలో శాంతియుతంగా తమ డిమాండ్లను నెరవేర్చాలని ధర్నా చేస్తున్న రైతులపై మోదీ ప్రభుత్వం పోలీసులతో దాడి చేయించడాన్ని ప్రతిఒక్కరూ ఖండించాలని ప్రజాపంథా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా అంబేడ్కర్ విగ్రహం వద్ద మోదీ దిష్టిబొమ్మను దహనం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. 4సంవత్సరాల క్రితం మోదీ తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ నియంతృత్వ విధానాన్ని ప్రతిఒక్కరూ ఖండించాలని కోరారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు చంద్రకళ, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రామోజీ, పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్కె గులాం, ఆటో యూనియన్ జిల్లా కరీంనగర్ గూగుల వీరబాబు పాల్గొన్నారు.

పనులు త్వరితగతిన పూర్తిచేయాలి



ఆడిటోరియం నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజని

తిరుమలగిరి (తుంగతుర్తి) : మున్సిపాలిటీ పరిధిలో రూ.21కోట్లతో నిర్మిస్తున్న ఆడిటోరియం పనులను త్వరితగతిన పూర్తిచేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్ కోరారు. బుధవారం ఆడిటోరియం, డంపింగ్‌యార్డు పనులను ఆమె పరిశీలించి మాట్లాడారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఆమె వెంట ఏఈ సురేష్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ యాకస్వామి, సిబ్బంది ఖదీర్, పరశురాములు, రాములు ఉన్నారు.

ఎంపీడీఓల బాధ్యతల స్వీకరణ

నూతనకల్ : మండల ఎంపీడీఓగా పి.సునీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె నల్లగొండ జిల్లా కట్టంగూర్ ఎంపీడీఓగా విధులు నిర్వర్తించి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమెను మండల పరిషత్ సిబ్బంది పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

తిరుమలగిరి ఎంపీడీఓగా లాజరస్

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండల ఎంపీడీఓగా బి.లాజరస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఉమేష్‌చారి నల్లగొండ జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓ లాజరస్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు.

సూర్యాపేట ఎంపీడీఓగా బాలకృష్ణ

సూర్యాపేట రూరల్ : సూర్యాపేట మండల ఎంపీడీఓగా జి.బాలకృష్ణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

చివ్వెంల ఎంపీడీఓగా సంతోష్‌కుమార్

చివ్వెంల(సూర్యాపేట) : మండల ఎంపీడీఓగా సీహెచ్ సంతోష్‌కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఎంపీడీఓ ఎల్.లక్ష్మి బదిలీపై నల్లగొండకు వెళ్లగా, వరంగల్ నుంచి బదిలీపై ఆయన ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీఓ గోపి, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్‌నాయుడు, జూనియర్ అసిస్టెంట్ దిలీప్, సిబ్బంది వీరాసింగ్, వెంకటప్రసాద్, జయంతి, లక్ష్మి పాల్గొన్నారు.

ఆత్మకూరు (ఎస్) ఎంపీడీఓగా మహ్మద్ హసీం

ఆత్మకూరు (ఎస్) : మండల ఎంపీడీఓగా మహ్మద్ హసీం బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఎంపీడీఓగా పనిచేసిన మన్సూర్ నాయక్ ఇటీవల సంగారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సిబ్బంది హసీంకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ సంజీవ, సిబ్బంది దయాకర్‌రెడ్డి, ప్రసాద్, స్వామి, అనీఫ్ ఉన్నారు.

తుంగతుర్తి ఎంపీడీఓగా శేషుకుమార్

తుంగతుర్తి : మండల ఎంపీడీఓగా కె.శేషుకుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత ఎంపీడీఓగా పనిచేస్తున్న భీంసింగ్ ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కావడంతో ఆయన స్థానంలో నల్లగొండ జిల్లా నాంపల్లి ఎంపీడీఓగా పనిచేస్తున్న కె.శేషుకుమార్ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

పెన్‌పహాడ్ ఎంపీడీఓగా వెంకటేశ్వర్‌రావు

పెన్‌పహాడ్ : మండల ఎంపీడీఓగా వెంకటేశ్వరరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నల్లగొండ జిల్లా మర్రిగూడ ఎంపీడీఓగా విధులు నిర్వర్తించి బదిలీపై వచ్చారు. ఆయనను సిబ్బంది పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

మద్దిరాల ఎంపీడీఓగా సత్యనారాయణరెడ్డి

మద్దిరాల : మండల నూతన ఎంపీడీఓగా సత్యనారాయణరెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎంపీడీఓగా పనిచేసిన సరోజ నల్లగొండకు బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో నర్సింహులపేట నుంచి బదిలీపై వచ్చారు.

సంక్షిప్త సమాచారం

చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

సూర్యాపేటటౌన్ : వసంత పంచమి సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని సరస్వతీ ఉన్నత పాఠశాలలో బాలబాలికలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీయూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కానుగంటి హనుమంతరావు మాట్లాడుతూ.. సరస్వతీదేవి జన్మదినమైన వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యామా రమేష్, డాక్టర్ దాచేపల్లి సుధీర్, తెలకలపల్లి పెంటయ్య, బెల్లంకొండ రాంమూర్తి, హరిప్రసాద్, బ్రహ్మచారి, పరంజ్యోతి, దేవరాజ్, తిరుమలేష్, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, విజయ్‌కృష్ణ పాల్గొన్నారు.

తాంద్ర కుమార్ ఆశయ సాధనకు కృషిచేయాలి

అర్వపల్లి : అర్వపల్లిలో ఎంసీపీఐయూ జాతీయ నాయకుడు తాంద్ర కుమార్ రెండో వర్ధంతిని బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య అతడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దిర్శనపు యాదయ్య, దిర్శనపు కృష్ణమూర్తి, సామాజిక తెలంగాణ మహాసభ జిల్లా నాయకుడు దడిపల్లి వెంకట్, నాయకులు సైదులు, సుధాకర్, శంకర్ పాల్గొన్నారు.

రథసప్తమి వేడుకను విజయవంతం చేయాలి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఈనెల 16న జరిగే రథసప్తమి వేడుకను విజయవంతం చేయాలని క్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకులు కాకులారపు జనార్దనస్వామి కోరారు. ఈ సందర్భంగా బుధవారం రథసప్తమి వేడుకల కరపత్రాలను ఆవిష్కరించి వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో క్షేత్ర నిర్వాహకులు గణపురం నరేష్, బాలమురళీకృష్ణ, గిరిధర్, మణికంఠ, అర్చకులు రామశర్మ, వేణుగోపాలశర్మ, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌పై ఫిర్యాదు

తిరుమలగిరి (తుంగతుర్తి) : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అనుచిత వ్యాఖ్యలు, దుర్భాషలాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుంకర జనార్దన్, కాంగ్రెస్ మండల నాయకులు దాచేపల్లి వెంకన్న, యాదగిరి, భాస్కర్, మోహన్, చంటి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలి



పెన్‌పహాడ్ : బంద్ కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ : ఈనెల 16న జరిగే గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి కోరారు. బుధవారం మండల పరిధిలోని అనాజిపురంలో వ్యవసాయ కూలీలకు సమ్మె కరపత్రాలను పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. ఉపాధిహామీ పథకానికి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కూలీలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి రూ. 200కోట్లు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ సంఘం జిల్లా నాయకుడు లక్కపాక ముత్తయ్య, వెంకన్న, జానయ్య, బొజ్జయ్య, వెంకన్న, సోమయ్య, సీతారాములు, సైదులు, లక్ష్మి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో విఫలం

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమైందని, కార్మికులు పోరాడి సాధించుకున్న వెల్ఫేర్ బోర్డును నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులు ఎంతో పోరాడి సాధించుకున్న చట్టాలను కాలరాస్తుందని, ఆ చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల పొట్టకొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఈనెల 16న జరగబోయే దేశవ్యాప్తం సమ్మెను కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు ఎస్‌కె భాష, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజా వెంకటేశ్వర్లు, సయ్యద్ అలీ, భాషమీరాభి, హనుమంతు, జాన్విజాన్‌బి, నాగమ్మ, లాలు, సైదులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

తిరుమలగిరి (తుంగతుర్తి) : ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నల్లచట్టాలు తీసుకరావడంతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమావేశంలో సీపీఐ నాయకులు యాదగిరి, పీడీఎస్‌యూ సురేష్, ఎం (సీపీఐ) నాయకులు నలుగూరి రమేష్, సీఐటీయూ నాయకుడు ప్రకాష్ పాల్గొన్నారు.

ధర్మభిక్షం జయంతిని జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ, ఎమ్మెల్యే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గీత పనివారల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మగాని ధర్మభిక్షం 102వ జయంతిని జయప్రదం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ధర్మ భిక్షం విద్యార్థి దశలోనే సూర్యాపేట పట్టణంలో విద్యార్థులకు వసతిగృహాలు ఏర్పాటు చేసి హాస్టల్లో విద్యాబుద్ధులు నేర్పించిన మహనీయుడు అని కొనియాడారు. నేడు ఆయన జయంతిని జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం చౌక్ వద్ద ఘనంగా నిర్వహించనున్నామని, కార్మికులు, కర్షకులు, శ్రేయోభిలాషులు, మేధావులు, యువజనులు, విద్యార్థులు, వివిధ పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు తప్పకుండా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు రేగటి లింగయ్య, నాయకులు ఐతరాజు లింగయ్య, రేగటి వెంకటేశ్వర్లు, పాదిల వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



మద్దిరాల : పోలుమల్లలో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ముక్కాల అవిలమల్లు



నాగారం : సీసీరోడ్డు పనుల ప్రారంభంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మద్దిరాల : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పోలమల్ల గ్రామంలోని కొత్త ఎస్సీకాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న, మాజీ సర్పంచ్ సిలివేరు భవానీలింగరాజు, ఎంపీటీసీ ఏలేటి మల్లారెడ్డి, ఏలేటి శ్యామ్, మామూనూరి ఉపేందర్, కార్యదర్శి గంట మహేష్, నాయకులు పాక అమృతమల్లు, రేసు లింగయ్య, పాల్వాయి పరశురాములు, ఇదయ్య, సంతు, మహేందర్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు, డ్రెయినేజీ పనులు ప్రారంభం

నాగారం : మండలంలోని ఫణిగిరి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20లక్షలతో సీసీరోడ్డు పనులు, రూ.5లక్షలతో చేపట్టనున్న డ్రెయినేజీ పనులను బుధవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పానుగంటి నర్సింహారెడ్డి, కసిరెడ్డి రాంరెడ్డి, నాతి వీరమల్లుగౌడ్, గట్టు లక్ష్మీకాంత్, శేఖర్‌రెడ్డి, రావుల సత్తయ్య, ఆలకుంట్ల బాలకృష్ణ, నాగు వెంకన్న, మందుల వెంకన్న, గట్టు రవి, శ్రీను, అవిలయ్య, బాలరాజు, లింగయ్య, రమేష్, అశోక్, బాబేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలి

అర్వపల్లి : పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని అర్వపల్లి ఎస్ఐ ఇందనూరి మహేందర్‌నాథ్ కోరారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హోంగార్డు అశోక్‌లను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ పిట్టల రవి, సిబ్బంది ఉమామహేష్, రాజా, నాగరాజు, వెంకన్న, శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు సన్మానం

తిరుమలగిరి (తుంగతుర్తి) : పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఐదు సంవత్సరాలుగా కోర్టు బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రవీణ్ తుంగతుర్తి పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా బుధవారం ప్రవీణ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఐ కె.సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తొడుసు చైతన్యకు సన్మానం

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన గురుకుల పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన తొడుసు చైతన్య ఫిజికల్ డైరెక్టర్‌గా ఎంపికైంది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చైతన్యను బుధవారం ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, మంగదుడ్ల దశరథ, నరేష్, అనంతుల వెంకటయ్య, చిప్పలపెల్లి అంజయ్య, చంద్రశేఖర్, మహేష్, బుచ్చిబాబు, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని ఇమాంపేట గ్రామానికి చెందిన ఒగ్గు లింగరాజు ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో మృతుడి కుటుంబానికి స్నేహితులు బుధవారం రూ.లక్ష ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో స్నేహితులు జిల్లా శ్రీనివాస్, నకిరేకంటి బాలకృష్ణ, జిల్లా సోమయ్య స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని ఘనంగా జరుపుకోవాలి

అర్వపల్లి : గిరిజనుల ఆరాధ్య దైవమైన సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా జరుపుకోవాలని గిరిజన సంఘం నియోజకవర్గ నాయకుడు లూనావత్ రవీందర్‌నాయక్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఈనెల 15న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించడం సంతోషకరమన్నారు. ప్రతి తండాలో జయంతిని జరుపుకోవాలని కోరారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించడాన్ని హర్షిస్తూ బుధవారం మండలంలోని నాన్యతండాలో మాజీ ఉపసర్పంచ్ గుగులోతు రెడ్యానాయక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే సామేలు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. గురువారం తిరుమలగిరిలో జరిగే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గుగులోతు రాములు, ఆర్.శేఖర్, జాటోతు రమేష్, కేలోతు మహేష్, కిష్టు, భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

21న సామాజిక తనిఖీపై ప్రజావేదిక

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 21న మండలంలో చేపట్టిన ఉపాధిహామీ పనులపై ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పేట మున్సిపల్ కమిషనర్ బదిలీ

సూర్యాపేట: సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డిని భువనగిరికి బదిలీ చేస్తూ బుధవారం ఆ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. బోడుప్పల్ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న బి.శ్రీనివాస్‌ను సూర్యాపేట కమిషనర్‌గా బదిలీ చేశారు. ఈయన ఒకటి రెండు రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నారు.

తిరుమలగిరి కమిషనర్‌గా రామదుర్గారెడ్డి



బాధ్యతలు స్వీకరించిన రామదుర్గారెడ్డి

తిరుమలగిరి (తుంగతుర్తి) : తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్‌గా రామదుర్గారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన దండు శ్రీనివాస్ నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా దండు శ్రీనివాస్‌ను, నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన రామదుర్గారెడ్డిని మున్సిపల్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలి

అర్వపల్లి : గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ్య పనులను పూర్తిచేసి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని ఎంపీడీఓ డి.సందీప్‌కుమార్ కోరారు. బుధవారం మండల పరిధిలోని కొమ్మాల, తిమ్మాపురం, అర్వపల్లి తదితర గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రెయినేజీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించే పనులు చేపట్టారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.